రంగారెడ్డి | వికారాబాద్ | మేడ్చల్
వార్త



# సాయంత్రం అయితే గజ గజ

**జిల్లాలో 15 డిగ్రీలకు పడిపోయిన ఉష్ణోగ్రతలు**
**ఉదయం వేళలో మంచు దుప్పటి**
**సాయంత్రం అయితే వణికించే చలి**
**విజృంభిస్తున్న సీజనల్ వ్యాధులు**
**వృద్ధులు, పిల్లలు అప్రమత్తంగా ఉండాలని వైద్యులు హెచ్చరిక**

**రంగారెడ్డి అర్బన్, నవంబరు 18, ప్రభాతవార్త :** పెరుగుతున్న చలి తీవ్రవారం రోజుల్లో మరింత తగ్గనున్న ఉష్ణోగ్రతలు చలి తీవ్రత రోజురోజుకు పెరుగుతోంది. చలికాలం ప్రారంభంలోనే చలి తీవ్రమవుతోంది. నవంబరు రెండో వారంలోనే ఇలా ఉంటే డిసెంబర్, జనవరి, ఫిబ్రవరి నెలలో చలితీవ్రత అధికంగా ఉంటుందనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. వాతావరణం పొడిగా, ఆకాశం నిర్మలంగా ఉండడంతో ఈ పరిస్థితి నెలకొందని, ఉత్తర, ఈశాన్య దిశ నుంచి తక్కువ ఎత్తులో గాలులు వీస్తుండడంతో చలి ఎక్కువగా ఉంటుందని వాతావరణశాఖ అధికారులు చెబుతున్నారు.



పగటిపూట గరిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదవుతున్నప్పటికి సాయంత్రం, రాత్రి వేళల్లో ఉష్ణోగ్రతలు

మిగతా 2లో

# కొర్రీలతో రైతులకు ఉరి వేస్తారా?

**పత్తి కొనుగోళ్లలో ఆంక్షలు అవసరమా!**
**ప్రకృతి ఒడిదొడుకుల మధ్య నష్టపోతున్న రైతుకు ఇచ్చే ఆసరా ఇదేనా?**
**28లక్షల టన్నుల సేకరణ టార్గెట్‌కు 2,700 క్వింటాళ్లే సేకరించారు**
**రూ.8100 మద్దతు ధర ఇచ్చి 12 క్వింటాళ్ల వరకు కొనండి**
**సిసిఐ నిబంధనలు సడలించాల్సిందే**
**కేంద్రంపై బిజెపి,కాంగ్రెస్ ఎంపిలు ఒత్తిడి చేయలేరా?**
**రాష్ట్ర ప్రభుత్వం రైతులను గాలికి వదిలేసింది**
**సరిపడా యూరియా లేదు.. రుణమాఫీ లేదు..**
**రైతు బంధు అమలులోనూ విఫలం**
**కరెంట్ కోతలతో తరచు ఇబ్బందులు**
**కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై సబితా ఇంద్రారెడ్డి ధ్వజం**



పూడూరు సాయిబాబా మిల్లులో పత్తిని పరిశీలించిన అనంతరం రైతులతో మాట్లాడుతున్న మాజీమంత్రి సబితా ఇంద్రారెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు మహేష్‌రెడ్డి, ఆనంద్ తదితరులు

**పూడూరు, నవంబరు 18, ప్రభాతవార్త :** రైతులను నట్టేట ముంచేందుకే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మొద్దునిద్ర పోతున్నాయని మాజీ మంత్రి, బిఆర్ఎస్ నాయకురాలు పట్లోళ్ల సబితా ఇంద్రారెడ్డి ఆరోపించారు. మంగళవారం మాజీ ఎమ్మెల్యేలు కొప్పుల మహేష్‌రెడ్డి, మెతుకు ఆనంద్‌లతో కలిసి పూడూరు మండలం పరిధి లోని రాకంచెర్ల, పూడూరు సాయిబాబా జిన్నింగ్ మిల్లులను సందర్శించి రైతు సమస్యలను తెలుసుకున్నారు. అనంతరం పత్తి కొనుగోలుపై మిల్లు సిబ్బంది, రైతులను అడిగి తెలుసు కున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎన్నికలముందు రైతులకు ఇచ్చిన హామీలను విస్మరించిన రేవంత్‌రెడ్డి ప్రభుత్వం రైతు సమస్యల పరిష్కారం కోసం ఒక్క కేబినెట్ సమా వేశంలో కూడా చర్చించలేదన్నారు. గతంలో కేసి ఆర్ రైతుల పక్షాన నిలబడి పండించిన పంటకు మద్దతు ధరతో చివరి గింజ కొనేవరకు కేంద్రంపై వత్తిడి తెచ్చారని గుర్తు చేశారు. కాంగ్రెస్, బిజెపి లకు చెరో 8మంది చొప్పున రాష్ట్రం

మిగతా 2లో

# మాదకద్రవ్యాలపై సమరం చేద్దాం

**ప్రతి ఒక్కరూ సైనికుల్లా మారాలి**
**పోలీసులకు ఏసిపి లక్ష్మీనారాయణ పిలుపు**



స్టేషన్ సిబ్బందితో ప్రతిజ్ఞ చేయిస్తున్న ఏసిపి

**షాద్‌నగర్, నవంబరు 18, ప్రభాతవార్త :** డ్రగ్స్ రహిత సమాజాన్ని నిర్మించడమే అందరి లక్ష్యమని సమాజంలో ప్రమాదకర మత్తు పదార్థాల విష వలయం నుండి యువతీ యువకులను ప్రజలను వీటి బారి నుండి తప్పించేందుకు ప్రతి పోలీసు యాంటీ డ్రగ్స్ సోల్జర్‌లుగా మారి విధి నిర్వహణలో చాక చక్యంగా వ్యవహరించాలని షాద్ నగర్ డివిజన్ అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ (ఏసిపి) ఎస్. లక్ష్మీనారాయణ పిలుపునిచ్చారు. మంగళవారం రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ పోలీస్ స్టేషన్లో పట్టణ సీఐ విజయకుమార్ నేతృత్వంలో మత్తు పదార్థాల నిషేధానికి ఏసిపి పోలీసు సిబ్బంది చేత ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ పోలీసు సిబ్బంది తమ విధినిర్వహణలో మత్తు పదార్థాల వినియోగంపై చకచక్యంగా వ్యవహరించి సమాచారాన్ని ఉన్నతాధికారులకు చేరవేయాలన్నారు. డ్రగ్స్ ను నివారించడం ప్రధాన బాధ్యతగా ఉండాలన్నారు. విద్యార్థులు, యువత డ్రగ్స్ దూరంగా ఉండి ఉన్నత స్థానాలకు ఎదగాలన్నారు. డ్రగ్స్, గంజాయిని నిర్మూలించేందుకు బాధ్యత గల పౌరులుగా యువత భాగస్వామ్యం కావాలన్నారు. విద్యార్థులు, యువత తమ పరిసరాలు, విద్యాలయాలు, ఇతర చోట్ల ఎక్కడైనా డ్రగ్స్ వినియోగించినా, విక్రయించినా, తరలించినా సమాచారం ఇవ్వాలన్నారు.
డ్రగ్స్ రహిత సమాజంతో రాష్ట్రంలాగే దేశం ఉన్నతంగా ఉంటుందన్నారు.
విద్యార్థులు, యువత డ్రగ్స్ కు దూరంగా ఉంటూ యాంటీ డ్రగ్స్ సోల్జర్‌గా మారాలన్నారు.
ఈ సందర్భంగా అధికారులు, సిబ్బంది అందరూ కలిసి డ్రగ్స్ నిర్మూలన అందరి బాధ్యత అంటూ ప్రతిజ్ఞ చేశారు.

4

## పోలీసులపై ఎఫ్ఐఆర్ నమోదు చేయాలి

**రాజశేఖర్ హత్యకు వారి ఉదాసీనతే కారణం**
**కమిషనర్ స్పందించకపోతే పోరాటాలు ఉధృతం చేస్తాం**
**24గంటల్లో ముఖ్యమంత్రి స్పందించాలి**
**రాజకీయ పార్టీల అసలు రంగు ప్రజాక్షేత్రంలోనే తేలుస్తాం**
**షాద్‌నగర్‌లో కొనసాగుతున్న ఆందోళనలు**



4

## యుద్ధ ప్రాతిపదికన హైవే రోడ్ విస్తరణ

**మేఘా కంపెనీ ప్రతినిధులకు సిఎం ఆదేశం**
**చేవెళ్ల నియోజకవర్గంలో పనులను పరిశీలించిన సిఎం ముఖ్య కార్యదర్శి**

## మండలానికి ఒక చోట బాల సభ

**పిల్లలకు హక్కుల గురించి అవగాహన**
**పంచాయతీ స్పెషల్ అధికారులు, సెక్రటరీలకు పర్యవేక్షణ బాధ్యత**
**వికారాబాద్ కలెక్టర్ ఆదేశం**

3

# డిజిటల్ తరగతి




జడ్‌పిహెచ్ పాఠశాలలో పనిచేయని యూపిఎస్ బ్యాటరీలు

**రూ.13 లక్షలు ఖర్చు పెట్టినా ఫలితం అంతంతే..**
**కరెంటు ఉంటేనే ఆన్‌లైన్ తరగతులు**
**పనిచేయని యూపిఎస్ బ్యాటరీలు**
**అస్తవ్యస్తంగా ఏర్పాటుతో విద్యుత్ షాక్**
**పత్తాలేని కాంట్రాక్టర్ ..**
**నీరుగారుతున్న ప్రభుత్వ లక్ష్యం**



ఐఎఫ్‌పి ప్యానల్ బోర్డు

**పెద్దేముల్, నవంబరు 18, ప్రభాతవార్త:** విద్యార్థులకు మెరుగైన విద్యాబోధనలు అందించాలనే లక్ష్యంతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రవేశపెట్టిన డిజిటల్ బోధన మసక బారుతోంది. ఇందుకోసం ప్రభుత్వం లక్షలు వెచ్చించినా.. కాంట్రాక్టర్ నిర్లక్ష్యం వల్ల ఫలితం లేకుండా పోతోంది. అస్తవ్యస్తంగా ఏర్పాటు చేసిన ఇన్వర్టర్ (యూపిఎస్ బ్యాటరీల) విద్యార్థుల ప్రాణాలమీదకు నెడుతోంది. మంబాపూర్ జిల్లా పరిషత్ పాఠశాలలో సుమారు 370 మంది విద్యార్థులకు గాను 18 ఉపాధ్యాయులు ఉన్నారు. నాలుగు సంవత్సరాల క్రితం 8,9,10 తరగతి విద్యార్థులకు డిజిటల్ బోధనల కోసం మూడు ఐఎఫ్‌పి ప్యానల్ బోర్డులు, యూపిఎస్ బ్యాటరీల ఏర్పాటుకు సమారుగా రూ. 13 లక్షలు ఖర్చుచేశారు. కరెంటు సరఫరా నిలిచిపోయినప్పుడు యూపిఎస్ బ్యాటరీల (ఇన్వర్టర్) ద్వారా ఆన్‌లైన్ బోధనలు కొనసాగిస్తారు. అయితే అక్కడ ఏర్పాటు చేసిన యూపిఎస్ బ్యాటరీలు పనిచేయకపోవడం వల్ల కరెంటు సరఫరా ఉన్నప్పుడే ఆన్‌లైన్ బోధన సాగుతోంది. దీంతో విద్యార్థులు తీవ్ర నిరాశకు గురవుతున్నారు. ఈ విషయంపై కాంట్రాక్టర్‌కు పలుమార్లు విన్నవించినా పట్టించుకోవటం లేదని తెలిపారు. యూపిఎస్ బ్యాటరీలను నిర్లక్ష్యంగా ఏర్పాటు చేయడం వల్ల ఇటీవల భోజన విరామ సమయంలో పదవ తరగతి విద్యార్థిని శ్రీవాణికి షాక్ తగిలిందన్నారు. ఆన్‌లైన్ భోధనాల ద్వారా విద్యార్థులు స్వంత వేగంతో సౌలభ్యంతో నేర్చుకోవడంతో పాటు విస్తృతమైన వనరులను పొందవచ్చు. విద్యార్థులు తమ సమయాన్ని ఎలా నిర్వహించుకోవాలో నేర్చుకుంటారు. ఇది సమయ నిర్వహణ నైపుణ్యాలను మెరుగు పరుస్తుంది. దేశంలో అత్యుత్తమ ఉపాధ్యాయుల నుంచి వివిధ రకాలు కోర్సులను ఎంచుకోవచ్చు.
డిజిటల్ తరగతుల వల్ల విద్యార్థులు మెరుగైన ఫలితాలను పొందే అవకాశం ఉంటుంది. అయితే యూపిఎస్ బ్యాటరీల పనిచేయక పోవడం వల్ల సరియైన సమయానికి ఆన్‌లైన్ భోధనలు నిర్వహించకపోవడంతో విద్యార్థులకు నష్టం తప్పడంలేదు.
డిజిటల్ తెర లేకపోవడంతో ఇబ్బందులు : డిజిటల్ పద్ధతిలో బోధించే పాఠ్యాంశాలు బాగా అర్థం చేసుకున్న విద్యార్థులు, డిజిటల్ తెర లేనప్పుడు ఇబ్బంది పడుతున్నారు. వీడియోల ద్వారా బోధన లేకపోవడంతో అర్థమవడం కష్టమవుతోందని వాపోతున్నారు. వెంటనే అధికారులు స్పందించి, తెరలకు అవసరమైన మరమ్మతులు చేయించాలని కోరుతున్నారు.

మహేశ్‌కు చెక్కు అందజేస్తున్న అదనపు కలెక్టర్ రాధికాగుప్తా



# అంగవైకల్యాన్ని జయించి

## అంతర్జాతీయ స్థాయిలో కెప్టెన్‌గా

**శ్రీలంకలో త్రోబాల్ ఛాంపియన్‌షిప్‌కు సారథ్యం వహించనున్న ధీరావత్ మహేశ్**

**ప్రభుత్వం నుంచి రూ.59 వేలు ఆర్థిక సహాయం**

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, నవంబరు 18, ప్రభాతవార్త :** అంతర్జాతీయ త్రోబాల్ ఛాంపియన్ షిప్‌లో పాల్గొనటానికి త్వరలో శ్రీలంకలో జరుగనున్న జూనియర్ త్రోబాల్ ఛాంపియన్‌షిప్‌కు కెప్టెన్‌గా ఎంపికైన మేడ్చల్ జిల్లా లింగాపూర్‌తండకు చెందిన దివ్యాంగుడైన క్రీడాకారుడు ధీరావత్ మహేశ్‌కు రవాణా, ఇతర ఖర్చుల నిమిత్తం ఆర్థిక సహాయంగా రూ.59వేల చెక్కును ఆయనకు మేడ్చల్ జిల్లా అదనపు కలెక్టర్ రాధిక గుప్తా అందజేశారు. జిల్లా కలెక్టర్ సూచనల మేరకు జిల్లా యువజన, క్రీడల అధికారి ప్రతిపాదనతో జిల్లా పరిశ్రమల జనరల్ మేనేజర్ అభ్యర్థనతో ఆ చెక్కును నియోవాంటేజ్ టెక్నాలజీ పార్క్‌లో ఉన్న యూనిట్ ద్వారా స్పాన్సర్‌షిప్ చెక్కును అందించారు. మంగళవారం మేడ్చల్ జిల్లా కలెక్టరేట్‌లోని తన ఛాంబర్‌లో ఆర్థిక సహాయంగా చెక్కును వారు అందించటంతో ఆ దివ్యాంగుడైన అంతర్జాతీయ క్రీడాకారుడు ధీరావత్ మహేశ్‌కు జిల్లా అదనపు కలెక్టర్ అందజేశారు. ఆయన ఇప్పటి వరకు క్రీడా పోటీలలో దేశ, విదేశాల్లో జరిగిన పలు క్రీడా ఈవెంట్స్‌లో పాల్గొని రాష్ట్ర స్థాయిలో 11పతకాలు (3బంగారు, 5వెండి, 3కాంస్య పతకాలు) సాధించారు.
ఇటీవలనే దివ్యాంగుడైన ధీరావత్ మహేశ్ శ్రీలంకలో జరుగనున్న జూనియర్ త్రోబాల్ ఛాంపియన్‌షిప్‌కు కెప్టెన్‌గా ఎంపికయ్యారు. ఈ క్రీడలలో పాల్గొనటానికి రవాణా, భాగస్వామ్య ఖర్చుల నిమిత్తం రూ.59వేలు ఆర్థిక సహాయం చేయాలని అభ్యర్థించారు. మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా యువజన, క్రీడల అధికారి ఆయన అభ్యర్థనను జిల్లా కలెక్టర్‌కు సమర్పించారు.
కలెక్టర్ సూచనలతో మేడ్చల్ జిల్లా పరిశ్రమల జనరల్ మేనేజర్ ఆ వెంటనే జిల్లాలోని శామీర్‌పేట మండలం తుర్క పల్లిలో ఉన్న పార్క్ మేక్-యూస్ నాలెడ్జ్ వారిని నియోవాంటేజ్ టెక్నా లజీ పార్క్ లోని తమ యూనిట్ ద్వారా స్పాన్సర్‌షిప్ అందించాలని అభ్యర్థించినట్లు తెలిపారు. దీనికి వారు స్పందించి ఇండియా పారా త్రోబాల్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా పేరున 59వేల రూపాయల చెక్కును అందించారు. ఈ మొత్తం రూపాయలు దివ్యాంగుడైన క్రీడాకారుడు ధీరావత్ మహేశ్‌కు ఎయిర్‌ఫేర్ చార్జీల నిమిత్తం జిల్లా అదనపు కలెక్టర్ రాదికగుప్తా ద్వారా ఆ చెక్కును అతనికి అందజేశారు.

# రూట్ రాంగ్ అయినా నో సిగ్నల్



**అలంకారప్రాయంగా ట్రాఫిక్ సిగ్నళ్లు**
**తాండూరులో ఏడేళ్లుగా ఇదే పరిస్థితి**
**జిల్లా కేంద్రంలోనూ కొన్ని చోట్ల ఇంతే..**
**నిర్వహణలో మున్సిపాల్టీ బాధ్యతారాహిత్యం**
**కొంతకాలం విరాళాలు సేకరించి మరమ్మతులు చేయించిన పోలీసులు**
**పరిగి, కొడంగల్ పట్టణాల్లో సిగ్నల్స్ ఊసే లేదు**
**క్రమబద్ధీకరణపై చేతులెత్తేసిన పోలీసులు**
**నిబంధనలకు పాతరేసిన వాహనదారులు**

**ప్రభాతవార్త, వికారాబాద్ జిల్లా ప్రతినిధి :** జిల్లాలో ఆర్భాటంగా ఏర్పాటు చేసిన ట్రాఫిక్ సిగ్నళ్లు నామ్‌కే వాస్తేగా మిగిలిపోయాయి. ట్రాఫిక్ క్రమబద్ధీకరిచాలన్న లక్ష్యంతో వాటిని ఏర్పాటు చేసినా క్రమంగా విస్మరించారు. ఫలితంగా ట్రాఫిక్ సిగ్నళ్లు అటంకార ప్రాయంగా దర్శనమి స్తున్నాయి. ఎనిమిదేండ్ల క్రితం వికారాబాద్, తాండూరు పట్టణాల్లో పలు కూడళ్ల వద్ద సిగ్నళ్లను ఏర్పాటు చేశారు. తాండూరు పట్టణంలోని ఇందిరాచౌక్, బస్‌స్టేషన్, శివాజీచౌక్ వద్ద కొద్ది రోజులు పనిచేశాయి. పోలీసు సిబ్బంది సిగ్నళ్ల ఆధారంగా కొంత వరకు ట్రాఫిక్ కంట్రోల్ చేశారు. కానీ చాలామంది వాహనదారులు నిబంధనలను అతిక్రమించడం పరిపాటిగా మార్చుకున్నారు. గ్రీన్ సిగ్నల్ వేయక ముందే వాహనాలను ముందుకు నడుపుతున్నారు. రెడ్ సిగ్నల్ వేసినా వాహనాలను ఆపకుండా వెళుతున్నారు. ఇలా రోజూ సిగ్నల్ జంప్ చేయడంతో పోలీసులు కూడా చేతులెత్తేశారు. పైగా తాండూరులో రోడ్లు అంతగా విశాలంగా నిర్మించలేదు. నాలుగు దాడుల జంక్షన్ల వద్ద ఫ్రీలెఫ్ట్ విధానం కూడా ఏర్పాటు చేయలేదు. రోడ్లకు ఇరువైపులా మార్కింగ్ వేయలేదు. సిగ్నళ్ల చోట జీబ్రా క్రాసింగ్, ఇందిరాచౌక్ ఐలాండ్ వద్ద ఎలాంటి సూచికలు ఏర్పాటు చేయలేదు. దానివల్ల వాహనాలు ఇబ్బడిముబ్బడిగా వెళుతుంటాయి. అక్కడ పోలీసుశాఖ ఇద్దరేసి హోంగార్డులను నియమించారు. వారికి ట్రాఫిక్ కంట్రోల్ చేయడం సాధ్యం కావడం లేదు. అప్పటి నుంచి ట్రాఫిక్ సిగ్నల్ లైట్లు వెలుగడం మానేశాయి. పట్టుమని పది మాసాలు కూడా సిగ్నళ్లు పనిచేయకపోవడంతో విమర్శలూ వచ్చాయి. ఇప్పుడు పోలీసులు, మున్సిపల్ అధికారులు, వాహనచోదకులు వాటి ప్రస్తావనే మరిచి పోయారు. వికారాబాద్ పట్టణంలో ఎన్టీఆర్ చౌరస్తా, బీజేఆర్ చౌరాస్త వద్ద మొన్నటి వరకు సిగ్నళ్లు పనిచేశాయి. కానీ వాహనదారులు నిబంధనలను పాటించడం లేదు. పరిగి, కొడంగల్ పట్టణాల్లో సిగ్నళ్లను ఏర్పాటు చేయాల్సి ఉంది. మూన్నాళ్ల ముచ్చటగా మారిన సిగ్నళ్లను ఏర్పాటు చేసేందుకు పోలీసుశాఖ భారీగా విరాళాలు సేకరించింది. వాటి నిర్వహణ బాధ్యత మాత్రం మున్సిపాలిటీలదే అంటున్నారు. ఆయా శాఖల మధ్య సమన్వయం కొరవడి ట్రాఫిక్ సిగ్నళ్లు వృధాగా మారాయి. జిల్లాలో ఉన్న నాలుగు ప్రధాన పట్టణాల్లో నిబంధనలకు విరుద్ధంగా వాహనాలు నడుస్తున్నాయి. త్రిపుల్ రైడింగ్, లైసెన్స్‌లేని డ్రైవర్లు నిత్యం దర్జాగా వెళుతున్నారు. కేవలం డ్రంక్ అండ్ డ్రైవ్‌పై సీరియస్‌గా తీసుకునే పోలీసులు వాహనాల ఇన్సూరెన్స్ విషయంలో పట్టించుకోవడం లేదు. సిగ్నళ్ల పునరుద్ధరణ, కొత్త సిగ్నళ్ల ఏర్పాటుపై పోలీసు ఉన్నతాధికారులు దృష్టి సారించాలని అంటున్నారు.



# మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి



సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ ప్రతీక్‌జైన్

**వికారాబాద్, నవంబరు 18, ప్రభాతవార్త :** మత్తు పదార్థాల నిర్మూలన ప్రతి ఒక్కరి బాధ్యత అని, యువత మత్తుపదార్థాల బారిన పడి జీవితాన్ని నాశనం చేసుకోరాదని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అన్నారు. మంగళవారం అనంతగిరిపల్లి తెలంగాణా సోషల్ వెల్ఫేర్ రేసిడెన్షియల్ (బాలుర) పాఠశాలలో శిశు సంక్షేమ శాఖ అధ్వర్యంలో ఏర్పాటు చేసిన మాదకద్రవ్యాల దుర్వినియోగం పై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్యతిథిగా పాల్గొని మాట్లాడుతూ, మత్తు పదార్థాలు సేవించరాదని, పిల్లలు పెద్దలు ఈ విషయంలో బాధ్యతగా ఉండాలని ఆయన పేర్కొన్నారు. మత్తు పదార్థాలు వాడటం వలన గుండె జబ్బులు అన్ని అవయవాలు పాడవటానికి కారణమవుతాయని, ప్రపంచం మిమ్మల్ని ఆరోగ్యవంతులుగా చూడాలన్న మత్తుపదార్థాల జోలికి వెళ్లకూడదని ఆయన అన్నారు. ఎవరైనా మత్తు పదార్థాలు తీసుకున్న, తీసుకున్నట్టు కనిపించిన సమాచారం ఇవ్వాలన్నారు. నిషేధిత పదార్థాల ం తీసుకోవడం తప్పు ,జీవితం బాగుండాలంటే కష్టపడి చదువుకోవాలని, చదువు వదిలేసి మత్తుకు అలవాటు పడితే జీవితాంతం ఇబ్బందులకు గురికావలసి వస్తుందని అన్నారు. తల్లిదండ్రులు ఎంతో కష్టపడి చదివిస్తారని, అందువల్ల క్రమశిక్షణతో, ఓపికగా చదువుకుని మంచి పౌరులుగా ఎదగాలని తెలిపారు. చదువుతో పాటు ఆరోగ్యకరమైన జీవితాన్ని గడపాల్సిన అవసరం ఉందని అన్నారు. జిల్లా ఎస్పీ నారాయణరెడ్డి మాట్లాడుతూ, నిషా యుక్త భారత్కార్యక్రమము పై పూర్తి అవగాహనా కలిగి ఉండాలని, డ్రగ్స్ రహిత రాష్ట్రంగా అభివృద్ధి చెందాలంటే యువత ఆరోగ్యంగా ఉండాలన్నారు. విద్యార్థులకు ఎవరైనా మత్తు పదార్థాలు ఇచ్చినచో తీసుకోకూడదని, ఈ విషయాన్ని వారి పాఠశాలలో ఉన్న ఉపాధ్యాయులకు, ప్రధానోపాధ్యాయులకు సమాచారం ఇవ్వాలని ఆయన సూచించారు. దేశ భవిష్యత్తు యువత పైనే ఆధారపడి ఉందని, యువత చెడు అలవాట్లకు గురికాకూడదని అన్నారు. ఈ సందర్భంగా మత్తు పదార్థాల నిర్మూళనపై విద్యార్థులచే ప్రతిజ్ఞ చేయించారు. నషా ముక్త్ భారత్ అభియాన్ పోస్టర్‌ను విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా శిశు సంక్షేమ అధికారి కృష్ణ వేణి, కళాశాల ఇంచార్జి ప్రిన్సిపాల్ నరసింహారావు, తదితరులు పాల్గొన్నారు.

### నషా ముక్త్ భారత్ అభియాన్ ప్రతిజ్ఞ

**మేడ్చల్, నవంబరు 18. ప్రభాతవార్త :** దేశవ్యాప్తంగా జరిగిన నషా ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా మేడ్చల్‌లోని మేడ్చల్ మున్సిపల్ కార్యాలయం, ప్రభుత్వ ఐటిఐ, ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో మాదకద్రవ్యాల నిరోధక ప్రతిజ్ఞ కార్యక్రమాన్ని మున్సిపల్ కమిషనర్ చంద్రప్రకాష్ ఆధ్వర్యంలో నిర్వహించారు. మాదకద్రవ్యాల వాడకాన్ని నిరోధించడంలో, బాధ్యతాయుతమైన పౌరసత్వాన్ని పెంపొందించడంలో విద్యార్థుల పాత్ర కీలకమని ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ అన్నారు. ఈ సామూహిక ప్రతిజ్ఞ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు, స్వయం సహాయక సంఘాలు, మున్సిపల్ ప్రతినిధులు పాల్గొన్నారు.

### మాదకద్రవ్యాల నిర్మూలనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి
### : కమిషనర్ నిత్యానంద్



మేడ్చల్ ప్రభుత్వ ఐటిఐలో మాదకద్రవ్యాల నిరోధక ప్రతిజ్ఞ నిర్వహిస్తున్న విద్యార్థులు

**ఘట్‌కేసర్ రూరల్, నవంబరు 18, ప్రభాత వార్త:** మాదకద్రవ్యాల నిర్మూలనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని పోచారం మున్సిపల్ కమిషనర్ నిత్యానంద్ అన్నారు. పోచారం మున్సిపల్ కార్యాలయం వద్ద మంగళవారం మాదకద్రవ్యాల నిరోధక ప్రతిజ్ఞ 2025 భాగంగా మున్సిపల్ సిబ్బంది చేత ప్రతిజ్ఞ చేయించారు. సమాజాన్నే భ్రష్టుపట్టించే మాదకద్రవ్యాల నిర్మూలనకు అందరం కట్టుబడి ఉండాలని అన్నారు. ఈ కార్యాక్రమంలో కమిషనర్‌తో పాటు మున్సిపల్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



పోచారం మున్సిపల్ కార్యాలయ ఆవరణలో మాదకద్రవ్యాల నిర్మూలనకై ప్రతిజ్ఞ చేస్తున్న కమిషనర్‌తో పాటు మున్సిపల్ అధికారులు.

### భేటీ పడావో.. బేటి బచావో..
### మేకగూడలో నషాముక్తిపై విద్యార్థుల మానవహారం

**నందిగామ, నవంబరు 18, ప్రభాతవార్త :** నందిగామ మండలంలోని మేకగూడ గ్రామంలో మంగళవారం ఐసిడిఎస్ షాద్నగర్ ప్రాజెక్టు పరిధిలోని మేక కూడా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బేటి పడావో.. బేటి పడావు , నషాముక్తి పై మాదక ద్రవ్యాల నిరోధక చట్టంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా మత్తు పదార్థాల వలన కలిగే అనర్థాలను విద్యార్థులకు వివరిస్తూ మానవహారం నిర్వహించారు. పాఠశాలల్లో 8 ,9, 10 తరగతి విద్యార్థులకు పౌష్టికాహారం, పోషక విలువలపై అవగాహన, మత్తు పదార్థాలను స్వీకరించడంలో కలిగే నష్టాలను వివరించారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ లక్ష్మీ ్మబాయి, పంచాయతీ కార్యదర్శి రామచంద్రనాయక్, హై స్కూల్ హెడ్మాస్టర్ ఉమామహేశ్వర్, ఉపాధ్యాయ బృందం, అంగన్వాడి టీచర్లు సువర్ణ ,ఆశ వర్కర్లు సునీత, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



మాదకద్రవ్యాల నియంత్రణపై మేకగూడ హైస్కూల్లో విద్యార్థుల మానవహారం.

### గుండ్లపోచంపల్లి మున్సిపల్ కార్యాలయంలో ప్రతిజ్ఞ

**మేడ్చల్, నవంబరు 18. ప్రభాతవార్త :** గుండ్లపోచంపల్లి మున్సిపల్ కార్యాలయంలో నషా ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మాదకద్రవ్యాల నిరోధక ప్రతిజ్ఞ చేశారు. డగ్స్ రహిత సమాజమే లక్ష్యంగా ప్రతి ఒక్కరు కృషి చేయాలని, తెలంగాణ ప్రభుత్వ సంకల్పంలో భాగస్వాములు కావాలని ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ వెంకటగోపాల్ కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది, ఆర్పీలు పాల్గొన్నారు.



గుండ్లపోచంపల్లి మున్సిపల్ కార్యాలయ ఆవరణలో ప్రతిజ్ఞ చేస్తున్న మున్సిపల్ కమిషనర్, సిబ్బంది

### అలియాబాద్‌లో జరిగిన మాదక ద్రవ్యాల నిరోధక ప్రతిజ్ఞ-2025 కార్యక్రమం
### ..పాల్గొన్న అధికారులు, సిబ్బంది, నాయకులు, యువకులు

**శామీర్‌పేట, నవంబరు 18. ప్రభాతవార్త :** అలియాబాద్ మున్సిపల్ కార్యాలయ ప్రాంగణంలో మాదక ద్రవ్యాల నిరోధక ప్రతిజ్ఞ-2025 కార్యక్రమం జరిగింది. మంగళవారం శామీర్‌పేట మండలం అలియాబాద్ మున్సిపల్ కార్యాలయం వద్ద మాదక ద్రవ్యాల నిరోధక ప్రతిజ్ఞ-2025 కార్యక్రమం జరిగింది. మాదక ద్రవ్యాల నిర్మూలనపై అవగాహన కల్పించే దిశగా ఈ ప్రతిజ్ఞ కార్యక్రమాన్ని నిర్వహించారు. అలియాబాద్ మున్సిపల్ కమిషనర్ చంద్రశేఖర్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. మాదక ద్రవ్యాల వల్ల సమాజానికి కలిగే హానికర ప్రభావాలపై అవగాహనను పెంపొందిస్తూ, వాటి నిర్మూలన కోసం ప్రతి ఫౌరుడు బాధ్యతగా ముందుకు రావాలని పలువురి చేత ప్రతిజ్ఞను చేయించారు. ఈ కార్యక్రమంలో ఇన్‌చార్జి మేనేజర్ శ్రీనివాస్‌రెడ్డి, శానిటరీ ఇన్స్‌పెక్టర్ శ్రీనివాస్, ఇన్‌చార్జి మెప్మా అధికారి ప్రమీలదేవి, టిపిఓ వికాస్, మున్సిపల్ ఎఇ సన, బిల్‌కలెక్టర్లు, డేటా ఎంట్రీ ఆపరేటర్స్, అధికారులు, సిబ్బంది, పలువురు నాయకులు, యువకులు పాల్గొన్నారు.



అలియాబాద్ మున్సిపల్ కార్యాలయ ప్రాంగణంలో జరిగిన మాదక

## ఘనంగా మహన్యాసపూర్వక ఏకాదశ రుద్రాభిషేకం

**-శివనామస్మరణతో ఆలయాల్లో భక్తుల సందడి**

**ఘట్‌కేసర్, నవంబరు 18, ప్రభాతవార్త:** ఘట్‌కేసర్ మున్సిపల్ ఎదులాబాద్‌లో మంగళవారం రామలింగేశ్వరస్వామికి మహాన్యాసపూర్వక ఏకాదశి రుద్రాభిషేకం ఘనంగా నిర్వహించారు. వంజరిబస్తీలోని శ్రీభవానీ సమేత రామలింగేశ్వర స్వామి ఆలయంలో అర్చకులు గుడివల్లి కుమార శర్మ ఆధ్వర్యంలో శివలింగానికి ఉదయం నుంచి సాయంత్రం వరకు అభిషేకం నిర్వహించారు. కార్తీకమాసం కృష్ణఅంగారక చతుర్ధశి, మాసశివ రాత్రి సందర్భంగా ఓంనమఃశివాయ అనే పంచాక్షరి మంత్రంతో శివస్వామికి మహాన్యాసపూర్వక రుద్రాభిషేకం జరిపారు. నీరు, పంచామృతం, వివిధ సుగంధద్రవ్యాలు, పసుపు, కుంకుమ, విభూతి, పూలతో అభిషేకం చేశారు. ప్రతియేటా కార్తీక మాసశివరాత్రి రోజున స్వామికి మహాన్యాసపూర్వక రుద్రాభిషేకం ఘనంగా నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈకార్యక్రమంలో కీసరగుట్ట ట్రస్ట్‌బోర్డు డైరెక్టర్ సామల అమరేందర్, మాజీ వార్డుసభ్యురాలు సామల భవాని, పొత్కని మల్లిఖార్జునరాజు, సంతోష, శ్యామల వెంకటేశ, సరిత, సామల నాగమణి, భానుక రఘువర్షిత, కొందరి రాజు, సజ్జు గజాడ కుటుంబసభ్యులు సాలమ శ్రీనివాస్, మగమ గణేష్, పొత్కని శ్వేత శివ గిరిజ , చందన, మంజుల అభిషేకంలో పాల్గొన్నారు.



ఎదులాబాద్‌లో అభిషేకం చేస్తున్న భక్తులు

## అనురాగ్ యూనివర్శిటీలో జాతీయ ఫార్మసీ వారోత్సవాలు

**ఘట్‌కేసర్ రూరల్, నవంబరు 18, ప్రభాత వార్త:** వెంకటాపూర్ అనురాగ్ యూనివర్శిటీలో మంగళవారం జాతీయ ఫార్మసీ వారోత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన యూనివర్శిటీ ఆఫ్ ఈస్ట్ లండన్ డాక్టర్ హెప్జిబా శామ్యూల్, ఫార్మసీ కళాశాల డీన్ వసుధాభక్షిలు పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి ఫార్మసీ వారోత్సవాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా విచ్చేసిన హెప్జిబా శామ్యూల్ మీ గ్లోబల్ హెల్త్ కేరీర్‌ను అన్‌లాక్ చేయండి అనే అంశంపైమాట్లాడుతూ వృత్తి పరమైన విలువైన సూచనలు చేశారు. ఆరోగ్య సంరక్షణలో ఫార్మసిస్టుల పాత్ర ఎంతో కీలకంయని అన్నారు. ఈ సందర్భంగా రక్తవర్గ నిర్ధారణ శిబిరం నిర్వహించారు. బ్లడ్ గ్రూపులను తెలుసుకోవడానికి దాదాపు 200 మందికిపైగా విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఫార్మసీ విభాగంతో పాటు ఎన్‌ఎస్‌ఎస్ సెల్ యూనిట్ 1, స్వస్థ్య క్లబ్‌ల సంయుక్తంగా నిర్వహించిన జాతీయ ఫార్మసీ వారోత్సవాల్లో ఎన్‌ఎస్‌ఎస్ యూనిట్ 1 ప్రోగ్రాం ఆఫీసర్ జె. రాజేంద్రకుమార్, ఫార్మసీ విభగాపు కో ఆర్డినేటర్ బి. తిరుపతి, నేషనల్ ఫార్మసీ వీక్ ఫ్యాకల్టీ కో ఆర్డినేటర్లు ఫర్హానా, సంతోషితో పాటు అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.



వెంకటాపూర్ అనురాగ్ యూనివర్శిటీలో జాతీయ ఫార్మసీ వారోత్సవాలను జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభిస్తున్న యూనివర్శిటీ ఆఫ్ ఈస్ట్ లండన్ డాక్టర్ హెజ్జిబా శామ్యూల్ తదితరులు.

## తూంకుంటలో మహిళ మెడలోని బంగారు గొలుసు చోరీ

**..చైన్ స్నాచింగ్ కేసు నమోదు**
**..దుండగుల కోసం పోలీసుల గాలింపు చర్యలు**
**..మహిళ నడుచుకుంటూ వెళుతుండగా**
**బైక్‌పై ఇద్దరు దుండగులు వచ్చి చోరీ చేసిన వైనం**

**శామీర్‌పేట, నవంబరు 18,ప్రభాతవార్త** తూంకుంట గ్రామంలో ఓ మహిళ రోడ్డున నడుచూకుంటూ వెళుతుండగ బైక్‌పై ఇద్దరు దుండగులు వెనక నుంచి వచ్చి ఆ మహిళ మెడలో నుంచి బంగారు గొలుసు (మంగళసూత్రం)ను లాక్కొని చోరీ చేసి పారిపోయారు. సోమవారం ఉదయం శామీర్‌పేట మండలం తూంకుంట మున్సిపాల్టీ కార్యాలయం వెనక గల రోడ్డున ఈ చైన్ స్నాచింగ్ కేసు సంఘటన చోటుచేసుకుంది. శామీర్‌పేట పోలీస్ ఇన్స్‌పెక్టర్ శ్రీనాథ్ కథనం ప్రకారం తూంకుంట గ్రామానికి చెందిన మల్కారం జమున (45) ఇంటి నుంచి పబుల్ క్రీక్ స్కూల్‌కు మెడికల్ సర్టిఫికెట్‌ను సమర్పించటానికి నడుచుకుంటూ బయలు దేరినట్లు తెలిపారు. ఉదయం 11.16గంటల సమయంలో తూంకుంటలోని ఓల్డ్ కైసర్ జిమ్ దగ్గరికి ఆమె నడుచుకుంటూ చేరుకున్న సమయంలో ఆమె వెనక నుంచి నలుపు, ఎరుపు రంగు గల పల్సర్ మోటర్‌సైకిల్‌పై వచ్చిన ఇద్దరు గుర్తుతెలియని దుండగులు ఆమె భయభ్రాంతులకు గురిచేసి మెడలో నుంచి బంగారు గొలుసు (మంగళసూత్రం) సుమారు 37.5గ్రాములు (సుమారు నాలుగు తులాలలోపు బంగారు గొలుసు)ను బైక్‌పై వెనక కూర్చున్న బలవంతంగ ఆమె మెడలో నుంచి లాక్కెళ్లినట్లు తెలిపారు. ఆమె మెడ నుంచి ఆ దుండగులు బంగారు గొలుసు లాగినపుడు వచ్చిన బలానికి రోడ్డుపై ఆమె పడిపోయినట్లు, ఆమె చేతికి, మోకాలుకు వేళ్లకు గాయాలు అయినట్లు పోలీసులు తెలిపారు. ఆమె మెడ నుంచి బంగారు గొలుసు చోరీ జరగటంతో అరిచినప్పటికీ, స్థానికులు చేరుకునే లోపే ఆ ఇద్దరు వ్యక్తులు కొద్ది దూరం వెళ్లి అరిస్తే చంపేస్తామని బెదిరించి ఆ దుండగులు పారిపోయినట్లు పోలీసులు తెలిపారు. ఆ ఇద్దరు దొంగలు రైడర్ బ్రౌన్‌షర్టు, బ్లాక్ బ్యాగు, మాస్క్,వైట్ షూస్ ధరించినట్లు, పిల్లియన్ రైడర్ వైట్ బ్లాక్ కాంబినేషన్ షర్ట్ షూలు, మాస్క్, బ్లాక్ బ్యాగుతో ఉన్నట్లు తెలిపారు. శామీర్‌పేట పోలీసులు కేసు నమోదు చేసి ఆ దుండగులను గుర్తించి పట్టుకోవటానికి ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి విచారణ వేగవంతం చేశారు. దొంగతనం చేసిన వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకునేందుకు గాలింపు చర్యలు చేపట్టారు. అదే ఇద్దరు నిందితులు ఇతర పోలీస్‌స్టేషన్ల పరిధిలోని సంఘటనలు జరిగినట్లు తెలిపారు. నాచారం పిఎస్ పరిధిలో ఒక చైన్ స్నాచింగ్ కేసు, జవహర్‌నగర్ పిఎస్ పరిధిలోనూ ఒక అటెమ్ట్ కేసు, మరొకటి చైన్ స్నాచింగ్ కేసు చేసినట్లు అనుమానాలు వెల్లడి అవుతున్నట్లు పోలీసులు పేర్కొన్నారు. ఈ విషయాలను సంబంధిత పోలీస్‌స్టేషన్లకు తెలియజేసినట్లు, నిందితులను పట్టుకునేందుకు ఇంటర్ స్టేషన్ కోఆర్డినేషన్ ద్వారా సంయుక్తంగా పట్టుకునేందుకు చర్యలు చేపట్టటం జరిగిందని శామీర్‌పేట సిఐ శ్రీనాథ్ వివరించారు. శామీర్‌పేట పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.



తూంకుంటలో జరిగిన చైన్‌స్నాచింగ్ కేసు సంఘటన సిసి ఫుటేజీలో బాధిత మహిళ మెడ నుంచి బంగారు గొలుసును ఇద్దరు దుండగులు బైక్‌పై వచ్చి లాక్కొని చోరీ చేసి పారిపోతూ కనిపించిన దృశ్యం

### ..మహిళలు ఆభరణాల విషయంలో అప్రమత్తంగా ఉండాలి
### ..సిఐ శ్రీనాథ్

మహిళలు ఇంటి బయట వెళ్లెటపుడు బంగారు ఆభరణాలు కనపడకుండ ఉంచుకోవాలని, వీధుల్లో ఒంటరిగా వెళ్లవద్దని, ఒంటరిగా ప్రయాణించవద్దని, కొత్త వారు అనుమానంగ కనిపిస్తే వెంటనే 100కు డయల్ చేయాలని సమాచారం ఇవ్వాలని శామీర్‌పేట సిఐ శ్రీనాథ్ సూచించారు. ప్రజలు అప్రమత్తంగా ఉంటేనే ఈ రకమైన నేరాలను త్వరితగతిన అరికట్టవచ్చని ఆయన సూచించారు. బంగారం విలువ పెరగటంతో ఏది ఏమైనా మహిళలు ఆభరణాల విషయంలో అప్రమత్తంగ ఉండటం అవసరమని స్పష్టంగ చెప్పవచ్చు.

## సిపిఐ ముగింపు ఉత్సవాలకు భారీగా తరలి రావాలి

-సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు పశ్య పద్మ

**వికారాబాద్, నవంబరు 18, ప్రభాతవార్త :** ఖమ్మంలో డిసెంబర్ 26న సీసీఐ ముగింపు ఉత్సవాలు నిర్వహిస్తున్నామని, ఈ కార్యక్రమానికి పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున తరలిరావాలని సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యులు పశ్య పద్మ పిలుపునిచ్చారు. మంగళవారం వికారాబాద్ జిల్లాకి సిపిఐ బస్సు జాత వచ్చిన సందర్భంగా, స్థానిక నాయకులు ఘనంగా స్వాగతం పలికారు. బస్సు జాతకు నాయకత్వం వహిస్తున్న జాతీయ కార్యవర్గ సభ్యురాలు, రాష్ట్ర సెక్రటేరియట్ సభ్యులు పశ్య పద్మ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ, దేశానికి స్వాతంత్రం వచ్చినప్పటి ండి ఎన్నో ఉద్యమాలు, త్యాగాలు, బలిదానాలు పార్టీ నాయకులు చేశారని, ఎన్నో హక్కుల ం సాధించారని, ఉపాధి హామీ చట్టం, రైట్ టు ఇన్ఫర్మేషన్ యాక్ట్ ఇవన్నీ కూడా మా పార్టీ సూచించినవని తెలిపారు. దేశాన్ని అంబానీ ఆదానీలు శాసిస్తున్న తీరు చూస్తుంటే, రోజు,రోజుకు ప్రభుత్వ రంగ సంస్థలన్నీ నిర్వీర్యమై ప్రైవేటు పరం చేసి దేశాన్ని పెట్టుబడిదారులకు తాకట్టు పెట్టే పరిస్థితి ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. మధ్యతరగతి వ్యాపారులకు ఇది పెద్ద దోకా! దీన్ని ఎంత త్వరగా గుర్తిస్తే అంత మేలు అని అన్నారు. పేదలకు ఇండ్లు ,ఇండ్ల స్థలాలు ఇవ్వాలని, అధికారం కోసం, వివిధ పార్టీలు దాన్ని ఎన్నికల సమయాల్లో వాగ్దానాలు చేసి మరిచిపోతున్నారని అన్నారు. తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటానికి పిలుపునిచ్చింది సిపిఐ పార్టీ అని పేదలకు భూమిని పంచి పదివేల గ్రామాల ం నిజాం రజాకర్ల చెర నుండి కాపాడిందని గుర్తు చేశారు. విద్య, వైద్య రంగం అభివృద్ధి కోసం, కార్మికుల కోసం, రైతుల కోసం, రైతు కూలీలు, మహిళల కొరకు, యువకుల ఉపాధి కోసం నిరంతరం అలుపెరుగని పోరాటాలు సిపిఐ పార్టీ నిర్వహిస్తుందని తెలిపారు. జిల్లా కార్యదర్శి విజయలక్ష్మి పండిత్ మాట్లాడుతూ, 100 ఏండ్లు పూర్తి చేసుకున్న సిపిఐ పార్టీ నేటికీ ప్రజాదారణ పొందుతుంది అంటే మీ అందరి ఆశీర్వాదం అని, ఇతర పార్టీలు అధికారం కోసం, ఓట్ల కోసం మీ ముందు ఉంటారని, ఏ స్వార్థం లేకుండా ప్రజా సమస్యల పరిష్కారం ఏకైక లక్ష్యంగా పోరాటాలు చేస్తున్నామని తెలిపారు. ఈ జిల్లా కర్ణాటక సరిహద్దు కావడంతో ఆది నుంచి కూడా నిర్లక్ష్యానికి గురవుతూ వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు.

## యూనిటీ మార్చ్ కార్యక్రమంలో పాల్గొన్న మేడ్చల్ బిజెపి నాయకులు



యూనిటీ మార్చ్ కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు

**మేడ్చల్, నవంబరు 18. ప్రభాతవార్త :** ఉక్కు మనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతిని పురస్కరించుకొని, కేంద్ర యువజన వ్యవహారాలు, క్రీడల మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో మల్కాజ్‌గిరిలో నిర్వహించిన యూనిటీ మార్చ్ - మేరా యువ భారత్ కార్యక్రమంలో మేడ్చల్ బిజెపి నాయకులు పాల్గొన్నారు. దేశాన్ని సమగ్రత వైపు నడిపిన సర్దార్ పటేల్ గారి తపన, ధైర్యం, దూరదృష్టి భారత ప్రజలకు ఎల్లప్పుడూ స్ఫూర్తిదాయకమని ఆయన చూపించిన ఐక్యత మార్గాన్ని యువత అనుసరించాలనే సందేశంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మల్కాజ్‌గిరి ఎంపీ ఈటల రాజేందర్, మేడ్చల్ జిల్లా బీజేపీ అధ్యక్షుడు బుద్ది శ్రీనివాస్, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ఏనుగు సుదర్శన్ రెడ్డి, రాష్ట్ర నాయకుడు మల్లారెడ్డి, మేడ్చల్ అసెంబ్లీ కన్వీనర్ అమరం మోహన్ రెడ్డి, మేడ్చల్ అసెంబ్లీ కో కన్వీనర్ బోడా శ్రీనివాస్, మేడ్చల్ మున్సిపల్ అధ్యక్షురాలు జల్లి శైలజ హరినాథ్, గుండ్లపోచంపల్లి మున్సిపల్ అధ్యక్షుడు కావేరీ శ్రీధర్ ముదిరాజ్, మేడ్చల్ రూరల్ జిల్లా బిజెపి ఉపాధ్యక్షులు పాతూరి ప్రభాకర్ రెడ్డి, జవహర్నగర్ మున్సిపాలిటీ బిజెపి అధ్యక్షులు జోగా రావు, మేడ్చల్ మున్సిపల్ ప్రధాన కార్యదర్శిలు జకట ప్రేమ్ దాస్, కానుకంటి వంశీ విజయ్ వంజరి, బీ.జె.వై.ఎం రాష్ట్ర నాయకుడుసామల పవన్ రెడ్డి, టెలికమ్యూనికేషన్ అడ్వైజరీ కమిటీ సభ్యుడు భట్టు నాగేశ్వర్ రావు, బీ.జె.వై.ఎం రాష్ట్ర కార్యదర్శి రాగం అర్జున్, మేడ్చల్ మున్సిపల్ నాయకులు గౌలికర్ మహేష్, గాలి సంపత్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## యుద్ధప్రాతిపదికన హైవేరోడ్డు విస్తరణ

### జాతీయ రహదారి పనులు పరిశీలించిన సిఎం ముఖ్య కార్యదర్శి

**చేవెళ్ల, నవంబరు 18, ప్రభాతవార్త :** చేవెళ్ల నియోజకవర్గం లోని జాతీయ రహదారి పనులను సీఎం ముఖ్య కార్యదర్శి శ్రీనివాస రాజు మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా అప్పా జంక్షన్ నుండి మన్నెగూడ వరకు నేషనల్ హైవే పనులను పరిశీలించి మాట్లాడారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి ఆదేశాల మేరకు అధికారుల బృందం క్షేత్ర స్థాయి పనుల పరిశీలన చేయడం జరుగుతుందన్నారు. రోడ్ విస్తరణ పనులు యుద్ధ ప్రాతిపదికన చేపట్టాలని మేఘ కంపెనీ ప్రతినిధులకు ఆదేశాలు జారీచేయడం జరిగిందన్నారు. ఇటీవల జరిగిన బస్సు ప్రమాదానికి కారణమవుతున్న మలుపుల వద్ద రోడ్ విస్తరణ పనులు వేగవంతం చేయాలని వివరించారు. కార్యక్రమంలో నేషనల్ హైవే ప్రాంతీయాధికారి శివ శంకర్, మాజీ ఐఎఎస్ అధికారి సుందర్ అబ్నర్. చేవెళ్ల ఆర్డీవో కె. చంద్రకళ, మొయినాబాద్ తహసీల్దార్ కె. గౌతమ్ కుమార్, చేవెళ్ల తహసీల్దార్ బి. కృష్ణయ్యలతో పాటు మిషన్ భగీరథ ఎస్.ఈ చలమారెడ్డి, మేఘ కంపెనీ ప్రతినిధి సురేష్, ఎన్.హెచ్ ప్రాజెక్ట్ డైరెక్టర్, డిప్యూటీ తహసీల్దార్ రాజశేఖర్, స్థానిక గిర్దవర్లు రాజేష్, డిప్యూటీ సర్వేయర్ రత్నాకర్, మండల్ సర్వేయర్ జలజ తదితరులు పాల్గొన్నారు.



అప్పాజెంక్షన్ నుండి మన్నెగూడ వరకు బీజాపూర్ రహదారి పనులను పరిశీలించిన ముఖ్యమంత్రి కార్యాదర్శి శ్రీనివాస్ రాజు ఐ.ఏ.ఎస్. పాల్గొన్న ఆర్డీవో చంద్రకళ, ఎమ్మార్వోలు

## ప్రజా సంక్షేమానికే ప్రభుత్వం పెద్దపీట

### కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి

**కడ్తాల్, నవంబరు 18, ప్రభాత వార్త :** ప్రజా సంక్షేమానికే ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని ఎంబీఏ గార్డెన్ లో కడ్తాల్, తలకొండపల్లి మండలాలకు చెందిన కల్యాణ లక్ష్మి ్మ,షాది ముబారక్ 84 మంది లబ్ధిదారులకు చెక్కులను పంపిణీ చేశారు. అనంతరం మాట్లాడుతూ.. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో అధికారులు నాయకులు పారదర్శకంగా వ్యవహరించాలని, ఏలాంటి అక్రమాలు జరిగిన సహించేది లేదని ఎమ్మెల్యే హెచ్చరించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలో ప్రజా సంక్షేమానికే ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని, డ్రగ్స్ రహిత రాష్ట్రంగా నిలపడంలో ప్రజలంతా భాగస్వామ్యం కావాలని ,మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని, ప్రజాపాలన ప్రభుత్వంలో గ్రామాల అభివృద్ధి సంక్షేమం మానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని రానున్న రోజుల్లో మరింత అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో డిసిసిబి డైరెక్టర్ గంప వెంకటేష్ గుప్తా, ఏఎంసీ చైర్ పర్సన్ యాట గీత, తహసిల్దార్ జయశ్రీ, టీపిసిసి సభ్యులు ఆయిళ్ల శ్రీనివాస్ గౌడ్, వైస్ చైర్మన్ గూడూరు భాస్కర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, ఎంపీడీవో సుజాత, డిప్యూటీ తహసిల్దార్ లు ఆదిత్య, సంతోష్, మాజీ ప్రతినిధులు, నాయకులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## ఇందిరమ్మ ఇళ్ల ప్రొసీడింగులు అందజేత


ప్రొసీడింగులు అందజేస్తున్న దృశ్యం

**తాండూరు టౌన్, నవంబరు 18, ప్రభాతవార్త :** ఇందిరమ్మ ఇండ్ల పథకం కింద ఎంపికైన లబ్దిదారులకు ప్రొసీడింగులు అందజేశారు. తాండూరు పట్టణంలోని 9, 23, 28వ వార్డులలో మంగళవారం మున్సిపల్ ప్రత్యేకాధికారులు, అధికార కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు. పేద, బడుగు, బలహీనవర్గాల అభ్యున్నతి కోసం ప్రభుత్వం పాటు పడుతోందని వారు అన్నారు. ఎమ్మెల్యే బి.మనోహర్‌రెడ్డి ఆదేశాల మేరకు వార్డుల్లో ప్రొసీడింగులు అందజేశారు. ఇండ్లు లేని నిరుపేదల కోసం రూ.5 లక్షల వ్యయంతో గృహ నిర్మాణాలు చేపడుతున్నట్లు వారు వివరించారు. అర్హులైన లబ్దిదారులనే అధికారులు ఎంపిక చేసి ఇండ్లు నిర్మిస్తున్నారని తెలిపారు. మలి దశలో కూడా అర్హులైన లబ్దిదారులను ఎంపిక చేస్తారని చెప్పారు. కార్యక్రమంలో వార్డు ప్రత్యేకాధికారులు మహేశ్వరి, కాంగ్రెస్ సీనియర్ నేత సర్దార్‌ఖాన్, నాయకులు మోజామ్, తాండ్ర రాకేష్, బంటు మల్లప్ప, భరత్‌రెడ్డి, గాజుల మాధవి తదితరులు తమ వార్డుల్లో పాల్గొన్నారు.

## అంత్యక్రియలకు ఆర్థిక సాయం

**కుల్కచర్ల, నవంబరు 18, ప్రభాతవార్త :** నిరుపేద కుటుంబాలకు అండగా ఉంటామని డిసిసి జిల్లా ఉపాధ్యక్షులు భీంరెడ్డి, మార్కెట్ కమిటి ఛైర్మన్ ఆంజనేయులు అన్నారు. మంగళవారం మండల పరిధిలోని పిరంపల్లి గ్రామానికి చెందినసైదుపల్లి సత్యమ్మ(58) అనా రోగ్యంతో మృతి చెందింది. విషయం తెలుసుకున్న నేతలు సత్యమ్మ కుటుం బాన్ని పరామర్శించి అంత్యక్రియల నిమిత్తం రూ. 5వేలు ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా యువ నాయకులు కుమ్మరి స్వామి, గడ్డం వెంకటయ్య, శంకర్ నాయక్, పాల్గొన్నారు.


అంత్యక్రియలకు ఆర్థిక సాయం అందజేస్తున్న నాయకులు

## ఇంటి నిర్మాణాలు పూర్తి చేయాలి

**జిల్లేడు చౌదరి గూడెం, నవంబరు 18, ప్రభాతవార్త :** ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను వేగవంతంగా పూర్తి చేయాలని ఎంపిడిఓ ప్రవీణ్‌కుమార్ అన్నారు. మంగళవారం జిల్లెడు చౌదరిగూడెం మండలంలోని ఇంద్రానగర్ గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను ఆయన పరిశీలించారు. ప్రభుత్వం ద్వారా మంజూరు అయిన ఇందిరమ్మ ఇళ్లను పూర్తి చేయాలని ఆయన అన్నారు, ఇంటి నిర్మాణం జరుపుతునట్లు డబ్బులు వస్తాయని ఆయన అన్నారు. ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని ఆయన పెర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిఓ హన్మంత్‌రెడ్డి, పంచాయితీ కార్యదర్శి నరేష్ తదితరులు పాల్గొన్నారు.


ఇందిరమ్మ ఇళ్లను పరిశీలిస్తున్న ఎంపిడిఓ ప్రవీణ్‌కుమార్

## విద్యార్థులకు ప్లేట్లు పంపిణీ

**జిల్లేడు చౌదరి గూడెం, నవంబరు 18, ప్రభాతవార్త :** జిల్లెడు చౌదరిగూడ మండలంలోని ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు మంగళవారం ప్లేట్లు పంపిణీ చేశారు. మండల కేంద్రంలోని తహసీల్దారు కార్యాలయంలో పనిచేస్తున్న జూనియర్ అసిస్టెంటు సౌందర్య తన తల్లి జ్ఞాపకార్థంగా ప్రభుత్వ పాఠశాలలోని 130మంది విద్యార్థులకు ప్లేట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయులు సౌందర్యకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానో పాధ్యాయులు నీలమోహన్‌నాయక్, శివ లింగమ్మ, మహేష్, చందర్‌నాయక్, కవిత తదితరులు పాల్గొన్నారు.


విద్యార్థులతో సౌందర్య, ఉపాధ్యాయులు

## అల్పాహారంతో భక్తి చాటుకున్న నరేష్ గౌడ్

**కొత్తూరు, నవంబరు18,ప్రభాతవార్త:** కఠిన దీక్షతో 41 రోజుల పాటు పవిత్ర మాల ధరించిన అయ్యప్ప స్వాముల పట్ల భక్తి, సేవాభావం చాటుకుంటూ కొత్తపల్లి నరేష్ గౌడ్ అయ్యప్ప స్వామి భక్తులకు అల్పాహారం ఏర్పాటు చేశారు. కొత్తూరు మున్సిపల్ పరిధిలోని రైల్వే స్టేషన్ రోడ్ వద్ద మంగళవారం ఆయన అయ్యప్ప స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించగా, అనంతరం మాల ధరించిన స్వాములకు సత్కారం చేస్తూ అల్పాహారాన్ని పంచిపెట్టారు. ఈ సందర్భంగా నరేష్ గౌడ్ మాట్లాడుతూ, అయ్యప్ప దీక్ష ఎంతో పవిత్రమైనది. దీక్షలో ఉన్న స్వాములకు సేవ చేయడం మహోన్నతం. ఈ సేవలో భాగం కావడం నాకు భాగ్యంగా భావిస్తున్నాను, అన్నారు. అయ్యప్ప స్వాములకు అవసరమైన సౌకర్యాలు, సేవలు అందించేందుకు భవిష్యత్తులో కూడా ఇలాంటి కార్యక్రమాలు నిర్వహిస్తానని నరేష్ గౌడ్ తెలిపారు. భక్తి, సేవతో నిండిన ఈ కార్యక్రమంలో స్థానిక అయ్యప్ప భక్తులు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.


అల్పాహారం స్వీకరిస్తున్న అయ్యప్ప స్వాములు

## పాఠశాలలో స్వయం పరిపాలన దినోత్సవం

**ధారూరు, నవంబరు 18 ప్రభాతవార్త:** ధారూర్ మండల పరిధిలోని రాజాపూర్,ము న్నారు సోమరం ప్రాథమిక ఉన్నత పాఠశాలలో విద్యార్థులు మంగళవారం స్వయం పరిపాలన దినోత్స వాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యా ర్థులు ఉపాధ్యాయులుగా తోటి విద్యా ర్థులకు పాఠాలు బోధించి పలువురిని ఆకట్టుకున్నారు. తరగతుల నిర్వహణ అనంతరం సాంస్కృతిక కార్యక్రమాలు చేపట్టి ఆనందంగా ఉల్లాసంగా గడి పారు.ఈ కార్యక్రమంలో పాఠశాలల ప్రధానోపాధ్యాయులు సరస్వతి, అపర్ణ.ఉపాధ్యాయులు శ్రీనివాస్, మాణిక్యం. సమీనా, ఇందిరాప్రియదర్శిని, సి .శ్రీనివాస్, శ్రీకాంత్, జనార్దన్ రెడ్డి,విద్యార్థులు పాల్గొన్నారు.



మున్నూరు సోమరం ప్రాథమిక ఉన్నత పాఠశాలలో విద్యార్థులు

## షాద్‌నగర్ ఎస్సై శరత్‌కుమార్ బదిలీ

**షాద్‌నగర్, నవంబరు 18, ప్రభాతవార్త :** రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ పట్టణ సబ్ ఇన్స్పెక్టర్ సి. శరత్ కుమార్ కు బదిలీ జరిగింది. శరత్ కుమార్ పట్టణ పోలీస్ స్టేషన్ నుండి సైబరాబాద్ ఎస్ఓటి విభాగానికి బదిలీపై వెళ్తున్నారు. ఈ సందర్భంగా చాలా కాలం పాటు ఇక్కడ ఎస్సైగా బాధ్యతలు చేపట్టిన శరత్ కుమార్ విధి నిర్వహణలో చురుకుగా కదిలే వాడని ఫిర్యాదులపై త్వరగా స్పందించేవాడని ఏసిపి లక్ష్మీ నారాయణ స్థానిక సీఐ విజయ్ కుమార్ అతని సేవలను ప్రశంసించారు.


షాద్‌నగర్ ఎస్సై శరత్‌కుమార్

## మృతుని కుటుంబ సభ్యులకు ఆర్థిక సాయం

**కేశంపేట, నవంబరు 18, ప్రభాతవార్త :** కేశంపేట మండల పరిధిలోని భైర్ఖన్ పల్లి గ్రామానికి చెందిన కుమ్మరి నారాయణ సోమవారం రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకుల ద్వారా విషయం తెలుసుకున్న కేశంపేట మాజీ జెడ్పిటిసి తాండ్ర విశాల శ్రావణ్ రెడ్డి మృతుని కుటుంబ సభ్యులకు ఐదు వేల రూపాయల ఆర్థిక సాయని మంగళవారం గ్రామ కాంగ్రెస్ నాయకుల ద్వారా అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు రాఘవేందర్ రావు, రూప్లానాయక్, కాంగ్రెస్ నాయకులు నరసింహశర్మ, కుమార్, అఖిల్, గణేష్ , కుమ్మరి రాఘవేందర్, నరేష్, రవి, రామచంద్రి, గొల్ల వెంకటయ్య, తదితరులు పాల్గొన్నారు.

# కాంచెరువు కట్టకు గండి

### వెంటనే స్పందించి చర్యలు తీసుకున్న అధికారులు

**కుల్కచర్ల, నవంబరు 18, ప్రభాతవార్త :** చెరువుకట్టకు గండిపడిన ఘటన మండల పరిధిలోని కామునిపల్లి కాంచెరువు కట్టకు చోటు చేసుకుంది.తహసిల్దార్ మనోహర్ చక్రవర్తి తెలిపిన వివరాల ప్రకారం ఇటీవల కురిసిన భారీవర్షాలతో చెరువు నిండుకుండలా తలపిస్తుంది. ఈ క్రమంలో చెరువు గండిపడింది. సోమవారం ఉదయం ఈ సంఘటన జరగడంతో, నీరు వృథాగా పోవడం గమనించిన గ్రామస్థులు ఆందోళన చెందారు. కేవలం పంట నష్టం మాత్రమే కాకుండా ఈ నీటి వల్ల ఇతర గ్రామాల చెరువులకు కూడా నష్టం వాటిల్లే అవకాశం ఉందని గ్రహించి అధికారులు, నాయకులకు సమాచారం ఇచ్చారు. వెంటనే స్పందించిన .తహసిల్దార్ మనోహర్ చక్రవర్తి, డిసిసి జిల్లాఉపాధ్యక్షులు భీంరెడ్డి,ఘటనా స్థలానికి చేరుకొని ట్రాక్టర్లు, జెసిబితో మట్టి, రాళ్లు వేసి గండిని పూడ్చారు.ఈ కార్యక్రమంలో మాజి సర్పంచ్ మహిపాల్ రెడ్డి, మాజి ఎంపిటిసి చందన బాల్‌రెడ్డి,జిల్లా నాయకులు స్వామి జనార్ధన్ రెడ్డి, కొమ్ము శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.


చెరువు కట్టకు మరమత్తులు చేయిస్తున్న అధికారులు, నాయకులు

# భక్తిశ్రద్ధలతో లంబాడీల సీత్లా పండుగ వేడుకలు


అన్నోజిగూడలో లంబాడీల ఆరాధ్యదైవమైన శ్రీజగదాంబ అమ్మవారికి బోనాల వేడుకలను పురస్కరించుకుని పూజలు చేసిన స్థానిక నాయకులు


లంబాడీల సీత్లా పండుగ సందర్భంగా ఊరేగింపుగా అమ్మవారి గుడికివస్తున్న భక్తులు.

**ఘట్‌కేసర్ రూరల్, నవంబరు 18, ప్రభాతవార్త :** పోచారం మున్సిపల్ అన్నోజిగూడలో బంజారాల సీత్లా పండుగ వేడుకలు మంగళవారం ఘనంగా జరిగాయి. బంజారాల ఆరాధ్యదైవమైన శ్రీజగదాంబ అమ్మవారికి లంబాడీలు భక్తిశ్రద్ధలతో బోనాలు సమర్పించారు. ఈ సందర్భంగా అమ్మవారిని పలువురు నాయకులు దర్శించుకుని పూజలు చేశారు. లంబాడీ మహిళలు సంప్రదాయమైన వస్త్రధారణ ధరించి బోనాల ఊరేగింపుతో వచ్చి అమ్మవారికి సమర్పించి పూజలు చేశారు. అమ్మవారిని దర్శించుకుని పూజలు చేసిన వారిలో పోచారం మున్సిపల్ మాజీ చైర్మన్ బోయపల్లి కొండల్ రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ నానావత్ రెడ్యానాయక్, బీఆర్ఎస్ మున్సిపల్ అధ్యక్షుడు మందాడి సురేందర్‌రెడ్డి, మాజీ మున్సిపల్ కౌన్సిలర్ సింగిరెడ్డి సాయిరెడ్డి, ఎస్‌వైఆర్ పౌండేషన్ ప్రధాన కార్యదర్శి సామల సందీప్‌రెడ్డి, శ్రీసంత్‌సేవాలాల్ ఆలయ కమిటీ చైర్మన్ గుగులోత్ గోవింద్ నాయక్, కాంగ్రెస్ నాయకులు సింగిరెడ్డి శ్రీకాంత్‌రెడ్డి, కొంతం శంకర్ రెడ్డి, మాజీ సర్పంచ్‌లు గాంధారి లక్ష్మీనారాయణ, బాలగోని చిన్ననర్సింహులు గౌడ్, బీఆర్ఎస్ నాయకులు బోయపల్లి రాజేశ్వర్‌రెడ్డి, జితేందర్ నాయక్, కేఎం. రెడ్డి, అబ్బవతి నర్సింహ, బి. శంకర్ గౌడ్, బీజేపీనాయకులు సీతారాం నాయక్, కిషాన్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# దేవాలయ అభివృద్ధికి భక్తుడు రూ. లక్ష విరాళం

**ఆమనగల్లు, నవంబరు 18, ప్రభాతవార్త:** ఆమనగల్లు మున్సిపాలిటీ పరిధిలోని ముర్తుజపల్లి గ్రామ హనుమాన్ దేవాలయం పునర్నిర్మాణానికి భక్తుడు రూ. లక్ష రూపాయల విరాళం అందజేశారు. గ్రామానికి చెందిన భక్తుడు కర్నాటి సాయిరెడ్డి గ్రామ పర్యటనకు విచ్చేసిన స్థానిక ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి సమక్షంలో దేవాలయ అభివృద్ధి కమిటీకి అందజేశారు. అభివృద్ధికి నోచుకోని హనుమాన్ దేవాలయం కలవిహీనంగా మారడంతో సాయి రెడ్డి పునర్నిర్మాణానికి చేయూతనందించేందుకు ముందుకు వచ్చారు. ఈ మేరకు మంగళవారం ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి సమక్షంలో విరాళాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి మాజీ సభ్యుడు ఆళ్ల శ్రీనివాస్ గౌడ్, ఆమనగల్లు మార్కెట్ కమిటీ చైర్మన్ యాట గీత నరసింహ, జిల్లా నాయకులు గూడూరు శ్రీనివాస్ రెడ్డి, నరేందర్ రెడ్డి, మండల నాయకులు జగన్ మానయ్య, ఎంఏ ఖలీల్, వస్పుల శ్రీశైలం, అలీమ్, శ్రీకాంత్, వీరారెడ్డి రత్నాకర్ రెడ్డి అల్వాల్ రెడ్డి, కొండల్ రెడ్డి , శేఖర్ తదితరులు పాల్గొన్నారు.


దాతను సన్మానిస్తున్న ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి

# రాజశేఖర్ హత్య కేసులో మరో నిందితుడు గణేష్ అరెస్ట్

### మొత్తం ఎనిమిది మంది నిందితుల అరెస్టు రిమాండ్

### షాద్‌నగర్ ఏసిపి ఎస్. లక్ష్మీనారాయణ వెల్లడి

**షాద్‌నగర్, నవంబరు 18, ప్రభాతవార్త :** ఎల్లంపల్లి గ్రామానికి చెందిన దళితుడు ఎర్ర రాజశేఖర్ హత్య కేసులో మరో నిందితుడినీ షాద్ నగర్ పోలీసులు చాకచక్యంగా అదుపులోకి తీసుకొని అరెస్ట్ చేశారు. మంగళవారం షాద్ నగర్ ఎసిపి ఎస్ లక్ష్మీ నారాయణ మరో నిందితుడు గణేష్ అరెస్టును ధ్రువీకరించారు. ఎర్ర రాజశేఖర్ హత్య కేసులో ప్రధాన నిందితుడు కాగుల వెంకటయ్యతో పాటు పత్తి శీను వడ్డే నర్సింలు సోమ సురేష్ అలియాస్ సోమచ్ చందన్ కుమార్ బిజ్జు రాఘవేందర్ ఆవుల శ్రీకాంత్ కావుల రాములులను నిన్న అరెస్టు చేసిన సంగతి విదితమే. అయితే తాజాగా మంగళవారం పరారీలో ఉన్న ఎనిమిదవ నిందితుడు గణేష్‌ను సిఐ విజయ్‌కుమార్ నేతృత్వంలో పలువురు సిబ్బంది గాలించి అతని అదుపులోకి తీసుకున్నట్లు స్పష్టం చేశారు. వీరిపై ఎస్సి ఎస్టి అట్రాసిటీ కేసుతో పాటు హత్య కేసు నమోదు చేసి అన్ని కోణాల్లో దర్యాప్తు జరిపి చట్టపరంగా శిక్షి ంచేందుకు చర్యలు తీసుకుంటామని ఎసిపి లక్ష్మీ నారాయణ వెల్లడించారు. అరెస్టుకు సంబంధించిన విషయాలను మీడియా వారిని అడగగా పలు విషయాలు వివరించారు. నిందితులను ఎవరిని వదిలిపెట్టే ప్రసక్తి లేదని ఈ కేసుతో సంబంధం ఉన్న అందరిపై చట్టరీత్య కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు. ఇప్పటికే ఈ హత్య కేసులో ఒక ఇన్నోవా మరొక టవేరా రెండు బైకులు ఒక సెల్ ఫోన్ కొంత నగదును పోలీసులు స్వాధీనం చేసుకోవడం జరిగిందని నిందితులను రిమాండ్‌కు తరలించడం జరిగిందని తెలిపారు.

**మీడియా ముసుగులో ప్రధాన నిందితుడు**

ఈ సందర్భంగా ఎర్ర రాజశేఖర్ హత్య కేసులో ప్రధాన నిందితుడైన ఎల్లంపల్లి గ్రామానికి చెందిన కాగుల వెంకటయ్య మీడియా ముసుగులో జర్నలిస్టుగా చలామణి అవుతున్నాడని షాద్ నగర్ ఎసిపి లక్ష్మీ నారాయణ ఈ సందర్భంగా మీడియా అడిగిన ప్రశ్నకు సమా ధానం చెప్పారు. ప్రజా మలుపు దినపత్రిక ఐడి కార్డు అతని పేరిట లభించిందని ఎసిపి తెలిపారు. కాగుల వెంకటయ్య కొంత గురువుగా కూడా చలమణి అవుతూ కొంతమంది శిష్యులను పోగు చేసుకున్నాడని వారి ద్వారా కొంతమందిని సమీకరించి తన హత్య కుట్రకు కొందరిని వాడుకున్నారని వారందరినీ ఇప్పుడు అరెస్టు చేసినట్లు ఏసీపి తెలిపారు. సంఘంలో పెద్ద మనుషులుగా చలామణి అవుతూ ఇలాంటి వికృతి కార్యకాలపాలకు పాల్పడుతున్న వారిపై నిఘా పెడదామని ఎసిపి తెలిపారు. అదేవిధంగా మీడియా ముసుగులో ఫేక్ ఐడి కార్డులతో జర్నలిస్టులుగా చలామణి అయ్యే వారిపై కూడా దృష్టి సారిస్తామని దీనిపై తమకు కొంతమంది సీనియర్ జర్నలిస్టులు ఫిర్యాదులు చేశారని వాటిని కూడా పరిశీలిస్తున్నామని త్వరలోనే నకిలీ మీడియా ప్రతినిధులపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని పేర్కొన్నారు.

**సిబ్బంది పనితీరు పై అభినందనలు**

ఎంతో సంచలనం సృష్టించిన ఎల్లంపల్లి గ్రామ దళితుడు ఎర్ర రాజశేఖర్ హత్య కేసులో కీలకంగా వ్యవహరించిన షాద్ నగర్ పోలీసులు సీఐ విజయ్ కుమార్, ఎస్సైలు సుశీల, శరత్ కుమార్ మరి కొంతమంది


మీడియా సమావేశంలో మాట్లాడుతున్న ఎసిపి లక్ష్మీనారాయణ

# శాస్త్రీయ డెయిరీ సాగుతో అధిక పాల ఉత్పత్తి

### పశువైద్య విశ్వవిద్యాలయం మాజీ రిజిస్టర్ ఆడా. కె. కొండల్ రెడ్డి

**షాబాద్, నవంబరు 18, ప్రభాతవార్త:** శాస్త్రీయ పద్ధతితో రైతులు డెయిరీ సాగు చేస్తే అధికంగా పాల ఉత్పత్తి సాధించి, లాభాలుగడిస్తారని పి.వి.నర్సింహారావు తెలంగాణ వెటర్నరీ విశ్వవిద్యాలయం మాజీ రిజిస్టర్ కె. కొండల్ రెడ్డి అన్నారు. షాబాద్ మండల పరిధిలోని కుర్వగూడ గ్రామంలో మంగళవారం శాస్త్రీయ పద్ధతుల ద్వారా డెయిరీ సాగు, పాల ఉత్పత్తులపై రైతులకు అవగాహన, శిక్షణను ఆస్ట్రేలియా రాయబారి కార్యాలయం ప్రత్యక్ష సహాయంలో భాగంగా ఒక రోజు శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ శిక్షణలో గ్రామీణ మహిళలు, యువతకు శాస్త్రీయ పద్ధతుల డెయిరీ సాగుపై అవగాహనను పెంచడం, పాల ఉత్పత్తుల విలువ జోడింపు ద్వారా ఆదాయ మార్గాలను పెంపొం దించుకునే అంశంపై శిక్షణను ఇచ్చారు. శిక్షణ పొందిన రైతులకు ధ్రువపత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. శాస్త్రీయ పద్ధతిలో పాడి పశువుల పెంపకం, పాల పదార్థాల తయారీపై పాడి రైతులకు మంచి లాభాలు ఉంటాయన్నారు. విభాగాధిపతి ప్రొఫెసర్ డా. ఎం. శశికుమార్, లైవ్‌స్టాక్ ప్రొడక్ట్స్ టెక్నాలజీ విభాగం ప్రొఫెసర్ డా. ఎం. సాహిత్య రాణిలు ఖోవా, కలాకండ్, పనీర్, చన్నా, రసగుల్లా, రసమలై, బసుందీ, మజ్జిగ, లస్సీ, ఫ్లేవర్డ్ మిల్క్, వే డ్రింక్స్ వంటి విలువ ఆధారిత పాల ఉత్పత్తుల తయారీపై వర్క్‌షాప్‌లు నిర్వహించారు. అలాగే పరిశుభ్రత, నాణ్యత ప్రమాణాలు, మార్కెటింగ్ అవకాశాల ప్రాముఖ్యతను వివరించారు. సేవాస్ఫూర్తి ఫౌండేషన్, ప్రాజెక్ట్ మేనేజర్ రత్నాకర్ మాట్లాడుతూ డెయిరీ రంగంలో గ్రామీణ మహిళల రాణించాలన్నారు. పాల ఉత్పత్తి, పశుపోషణ వంటి కార్యకలాపాల్లో మహిళల పాత్ర కీలకమని, శాస్త్రీయ పద్ధతులు, ప్రభుత్వ పథకాల వినియోగం, వ్యాపార నైపుణ్యాల సాధన ద్వారా స్వయం ఉపాధి అవకాశాలను అందిపుచ్చుకుంటూ అభివృద్ధి చెందాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ సంధ్య. మల్లికార్జున్ , కార్యదర్శి, యాదయ్య, శ్రీనివాస్ , పద్మ పాడి రైతులు, యాదయ్య , మహిళా పాడి రైతులు, గ్రామస్తులు పాల్గొన్నారు.



శిక్షణ పొందిన రైతులకు ధ్రువపత్రాల అందజేస్తున్న అధికారులు సమావేశంలో మాట్లాడుతున్న పశువైద్య విశ్వవిద్యాలయం మాజీ రిజిస్టర్ ఆడా. కె. కొండల్ రెడ్డి


కోట్‌పల్లి మండల కేంద్రంలో పలు రికార్డులను పరిశీలిస్తున్న వికారాబాద్ జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యానాయక్

## సాదాబైనామా దరఖాస్తులను త్వరగా పూర్తి చేయాలి

### వికారాబాద్ జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యానాయక్

కోట్‌పల్లి, నవంబరు, 18, ప్రభాతవార్త; సదాబైనామా కింద వచ్చిన దరఖాస్తులను త్వరగా పూర్తి చేయాలని వికారాబాద్ జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యానాయక్ అన్నారు. మంగళవారం నాడు కోట్‌పల్లి మండల కేంద్రంలోని తహశీల్దార్ కార్యాలయంలో ఆకస్మికంగా తనిఖీ చేసి సదాబైనామా కింద వచ్చిన దరఖాస్తులు మరియు పలు రికార్డులను పరిశీలించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.. భూ భారతిలో గ్రామ రెవెన్యూ సదస్సులో వచ్చిన దరఖాస్తులను ప్రతి ఒక్కటీ క్షుణ్ణంగా పరిశీలించి వాటిని పరిష్కరించాలన్నారు.అదే విధంగా మండలంలో సదాబైనామా కింద వచ్చిన దరఖాస్తులను వెంటనే పూర్తి చేయాలని వారు పేర్కొన్నారు, ఈకార్యక్రమంలో అయన వెంట ట్రైనీ కలెక్టర్, తహశీల్దార్ శ్రీనివాస్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.


కోట్‌పల్లి మండల కేంద్రంలో రికార్డు సెక్షన్ పరిశీలిస్తున్న వికారాబాద్ జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యానాయక్

## వామ్మో నాగరాజా..!

## షాద్‌నగర్ ఐసిడిఎస్ ప్రాంగణంలో విషసర్పం

### భారీ విష సర్పం రాకతో హడలెత్తిన సిబ్బంది

**షాద్‌నగర్ టౌన్, నవంబరు 18, ప్రభాతవార్త :** జనసంచారంలో అది కూడా ప్రభుత్వ కార్యాలయాల మధ్య భారీ విష సర్పం కనిపించింది. షాద్ నగర్ ఐసిడిఎస్ కార్యాలయ ప్రాంగణంలో భారీ సర్పం నాగుపాము కనిపించడంతో సిబ్బంది హడలెత్తారు. షాద్ నగర్ ఐసిడిఎస్ కార్యాలయ చుట్టుపక్కల ప్రాంగణం మొత్తం కొంత చెత్తాచెదారం పిచ్చి మొక్కల పొదతో నిండి ఉండడంతో పాములకు, విష కీటకాలకు ఆనవాళ్లుగా మారింది. మంగళవారం కార్యాలయంలో పనిచేసుకుంటున్న సిబ్బందికి భారీ సర్పం కనిపించడంతో వారు భయభ్రాంతులకు గురయ్యారు. కార్యాలయానికి సంబంధించిన టాయిలెట్ల ప్రదేశంలో ఈ పాము రాకతో గమనించిన మహిళా సిబ్బంది అక్కడ ఉన్నవారు భీతిల్లిపోయారు. సిబ్బంది ఈ సమాచారాన్ని స్థానిక మున్సిపల్ కార్యాలయానికి తెలియజేయడంతో అక్కడ సిబ్బంది చేరుకొని పారిశుధ్య పనులు చేపట్టారు. అనేక కార్యాలయాల సముదాయాలు ఇక్కడ ఉండడంతో చాలామంది తమ పనుల కోసం ఇక్కడికి వస్తుంటారు అయితే చుట్టుపక్కల పారిశుద్ధం సరిగా లేకపోవడంతో ఇలాంటి విష కీటకాల వల్ల ప్రమాదం పొంచి ఉంది. అంతేకాదు పొద్దున్నే ఉదయం వేళలలో స్థానికులు చాలామంది మార్నింగ్ వాక్ కోసం ఈ ప్రాంతానికి వస్తూ ఉంటారు. వారు కొంత జాగ్రత్తగా ఉండాల్సి న అవసరం ఉంది.

## కుక్కను ఢీ కొట్టిన ద్విచక్ర వాహనదారుడు మృతి

**యాచారం, నవంబరు 18, ప్రభాతవార్త :** కుక్కను ఢీ కొట్టిన ద్విచక్ర వాహనదారుడు తీవ్ర గాయాలపాలై 108 లో ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యలో మృతి చెందిన సంఘటన యాచారం పోలీసులు పరిధిలో చోటుచేసుకుంది. సిఐ నందీశ్వర్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. యాచారం మండలం చౌదర్పల్లి గ్రామానికి చెందిన అజ్జు (40) గత కొంతకాలంగా చిదేడు గ్రామంలో నివసిస్తున్నాడు. ఆయనకు భార్య ఆశ ఇద్దరు కుమారు, కూతురు, పట్నంలో పనులు ముగించుకొని రాత్రి 9 గంటల ప్రాంతంలో గుంగల్ గేట్ నుండి గడ్డమల్లయ్యగుడకు చేరుకున్న సమయంలో రోడ్డు పైన కుక్క అడ్డు రావడంతో ద్విచక్రవాహం ఉన్న వ్యక్తి రోడ్డు పైన పడి తీవ్ర గాయాల పాలయ్యాడు. మృతున్ని పోస్టుమార్టం నిమిత్తం ఇబ్రహీంపట్నం తరలించి కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## స్కేటింగ్‌లో కేశవ్ చౌహాన్‌కి ద్వితీయ బహుమతి

**యాచారం, నవంబరు 18, ప్రభాతవార్త :** యాచారం మండల పరిధిలోని తక్కలపల్లి తండా గ్రామానికి చెందిన సభావట్ హనుమంత్ కుమారుడు కేశవ చౌహాన్ తెలంగాణ ఇంటర్ స్కూల్ స్పోర్ట్స్ ఛాంపియన్ క్రీడల్లో స్కేటింగ్ పాల్గొని ద్వితీయ బహుమతి గెలుపొందాడు. చిన్నతనంలోనే క్రీడల్లో మక్కువతో ద్వితీయ బహుమతి పొందడం బంధుమిత్రులు గ్రామస్తులు అభినందనలు తెలిపారు. క్రీడలతో మానసిక ఉల్లాసం శారీరక దారుఢ్యం పెంపొందుతుంది.



ద్వితీయ బహుమతితో కేశవ్ చౌహాన్

## డయాలిసిస్ యూనిట్‌ను సందర్శించిన డాక్టర్ అనురాధ

**మేడ్చల్, నవంబరు 18, ప్రభాతవార్త :** ఉస్మానియా జనరల్ ఆస్పత్రి ప్రముఖ నెఫ్రాలజిస్ట్ డాక్టర్ అనురాధ మేడ్చల్ ప్రభుత్వ ఆస్పత్రిలోని డయాలిసిస్ యూనిట్‌ను సందర్శించారు. యూనిట్‌లో చికిత్స పొందుతున్న మొత్తం 25 మంది రోగులను ఒక్కొక్కరిని వ్యక్తిగతంగా పరిశీలించి, వారి ఆరోగ్య స్థితిని సమీక్షించారు. అనంతరం వారికి అవసరమైన మందులు, చికిత్స సూచనలు అందించారు. ఈ సందర్భంగా ఆమె మెడికల్ రికార్డులను పూర్తిగా పరిశీలించ డంతో పాటు రోగులకు అంది స్తున్న సేవల నాణ్యతను ఆరా తీస్తూ ఆర్వో ప్లాంట్ పనితీరును కూడా పరిశీలించారు. రోగుల పట్ల బాధ్యతగా, నిబద్ధతో సేవలు అందిస్తున్నందుకు యూనిట్ సిబ్బందిని ఆమె ప్రశంసించారు.అదేవిధంగా రోగులతో మాట్లాడి వారి అభిప్రాయాలు, అవసరాలు, వారు ఎదుర్కొంటున్న సమస్యలు తెలుసుకుని తగిన సూచనలు చేశారు. ఈ కార్యక్రమానికి సాప్ మెడికల్స్ జనరల్ మేనేజర్ శివకుమార్, యూనిట్ ఇన్‌చార్జ్ రోహిత్ పాల్గొన్నారు.


మేడ్చల్ ప్రభుత్వ ఆస్పత్రిలోని డయాలిసిస్ యూనిట్‌లో చికిత్స పొందుతున్న రోగితో మాట్లాడుతున్న ఉస్మానియా ఆస్పత్రి నెఫ్రాలజిస్ట్ అనురాధ

## వరి కొనుగోలు కేంద్రం ప్రారంభం


వరి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు బోడి వెంకట్ రెడ్డి

**దౌల్తాబాద్,నవంబరు 18, ప్రభాతవార్త :** దౌల్తాబాద్ మండల కేంద్రంలోని మాటూర్ గ్రామంలో వరి కొనుగోలు కేంద్రాన్ని మంగళవారంరోజు కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు బోడి వెంకట్‌రెడ్డి ప్రారంభించారు.ఈ సంధర్బంగా వారు మాట్లాడుతూ..రైతులందరు కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు.రైతులు ఎలాంటి ఇబ్బందులు పడకూడదని ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసిందన్నారు.ఈ కార్యక్రమంలో ఎఎంసీ చైర్మన్ అంబయ్య గౌడ్,పీఎసీయస్ చైర్మన్ శేరి వెంకట్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.